సాక్షి

# సంస్కృతులను ఏకం చేసిన సంగం పండుగ

సాక్షి, చెన్నై: భారతీయ శాస్త్రీయ కళలు, గ్లోబల్ హార్మోనీ ద్వారా సంస్కృతులను ఏకం చేసే విధంగా సంగం పండుగ చెన్నైలో మంగళవారం జరిగింది. బాలాదేవి చంద్రశేఖర్, కార్తీక్ ఫైన్ ఆర్ట్స్ ద్వారా సంగం ఫెస్టివల్ అసాధారణమైన భారతీయ శాస్త్రీయ కళాకారులు , దక్షిణాసియా కళల సంరక్షణ, ప్రచారం , ప్రదర్శనకు కట్టుబడి నిర్వహించారు. చెన్నైలోని మైలాపూర్‌లోని భారతీయ విద్యా భవన్‌లో ఉదయం నుంచి సమగ్ర మూడు భాగాలుగా పండుగను నిర్వహించారు. భరతనాట్య విద్వాంసులు బాలాదేవి చంద్రశేఖర్ స్థాపించి, విశిష్టతగా నిలిచిన సంగం ఫెస్టివల్ కేవలం కళాత్మక కార్యకలాపాలకు అతీతంగా, భారతదేశంలోని కళల సంఘానికి విజ్ఞానం, ప్రచారం, సూచనలు, తిరుగులేని మద్దతును అందిస్తూ విస్తృతమైన వనరుల కేంద్రంగా పనిచేస్తున్నట్లు ఈ వేదికపై ప్రకటించారు. తంజావూరు హరిహరన్ హేరంబనాథన్ రచించిన తంజావూరు క్వార్టెట్ , సోలో థిమాటిక్ డ్యాన్సర్. గేయ రచయితలు సంగీత స్వరకర్త రాజ్‌కుమార్ స్వరకర్త. గోపికా వర్మల ప్రత్యేక కార్యక్రమాలతో సంగం ఫెస్టివల్ వీనుల విందుగా సాగాయి. ముందుగా ఈ ఫెస్టివల్‌ను పారిశ్రామికవేత్త నల్లికుప్పుస్వామి చెట్టి, నిర్వాహకులు చంద్రశేఖర్, బాల దేవి చంద్రశేఖర్, రాజ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఆసంతరం సంగం ఫెస్టివల్ ప్రదర్శనలు, ఉపన్యాసాలు, వర్క్‌షాప్‌లు, డిజిటల్ కార్యక్రమాలు సాగాయి. సంగం ఉత్సవం ప్రపంచ స్థాయి భారతీయ శాస్త్రీయ కళాకారులు, దక్షిణాసియా కళలను సంరక్షించడం, ప్రోత్సహించడం, ప్రదర్శించడం కోసం అంకితం చేయబడిందని భరతనాట్య కళాకారులు బాలాదేవి చంద్రశేఖర్ పేర్కొన్నారు.



వేడుకల్లో నిర్వాహకులు